జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 12 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 320 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# ఫుట్ పాత్ ఆక్రమణలపై చర్యలు చేపట్టిన జీహెచ్ఎంసీ అధికారులు

## కృష్ణకాంత్ పార్క్ నుంచి జేజే హాస్పిటల్ వరకు ఆక్రమణల తొలగింపు





**జూబ్లీహిల్స్, జూన్ 11 (ప్రజాజ్యోతి)**

తాత్కాలిక, శాశ్వత నిర్మాణాలతో ఫుట్పాత్లను ఆక్రమించి వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు గురువారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆయా వ్యాపార సంస్థల వద్దకు వచ్చే వినియోగదారులు రహదారులపై ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలకు, ప్రజా అసౌకర్యాలకు కారణమవుతున్న ఆక్రమణలను తొలగించేందుకు జీహెచ్ఎంసీ సర్కిల్-38 అధికారులు సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కృష్ణకాంత్ పార్క్ నుంచి జేజే హాస్పిటల్ వరకు ఉన్న ఫుట్పాత్ ఆక్రమణలను తొలగించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఫుట్పాత్లను ఆక్రమించడం, రహదారులపై అనధికారికంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వ హించడం సహించబోమని అధికారులు హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం ఇలాంటి ప్రత్యేక తనిఖీలు, ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీ వాచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, శానిటేషన్ డీఈ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంత భూ సేకరణ ఆపాలి

## సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహా.. రైతుల పేర్లు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలి

## రైతులందరికీ రైతు సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చాలి .. ఇంటింటా ప్రజల్ని చైతన్యం చేసిన సిపిఎం నాయకులు



**యాచారం, జూన్ 11 (ప్రజాజ్యోతి):**

నిషేధిత జాబితాలో ఉన్న రైతుల భూములను ఆన్లైన్లో నమోదు చేసి తద్వారా రైతులందరికీ రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ డిమాండ్ చేశారు. మేడిపల్లిలో ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంత భూసేకరణ విషయంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రజల్ని చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాడు ఫార్మాసిటీ పేరుతో గత ప్రభుత్వ, నేడు ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల్ని మోసం చేశాయన్నారు. రైతుల భూముల పరిరక్షణ కోసం సిపిఎం పార్టీ ఉద్యమాలు ఎన్నో చేస్తుందని ఈ క్రమంలోనే బలవంతపు సేకరణ నిలిపివేయాలన్న ఆలోచనతో రైతుల పక్షాన సిపిఎం పార్టీ మరో ముందడుగు వేస్తూ ఇంటింటా ప్రజల్ని చైతన్యం చేస్తుందన్నారు. భూములు కోల్పోయిన రైతులందరికీ పట్టా పత్రాలు ఇవ్వకపోగా నేడు రేపు అంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే పట్టా పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2013 చట్టం ప్రకారం రైతులను కూలీలను ఆదుకోవాలని భూమిలేని ఒక్కొక్కరికి రూ.5 లక్షలు, ఇంటికో ఉద్యోగం ఇచ్చి పునరావాసం కల్పించాలని కోరారు. లేదంటే రైతులు కూలీలతో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యదర్శులు గడ్డం కుమార్, భూషణ్, రైతులు, కూలీలు ఉన్నారు.

# ఎమ్మెల్యే శంకరన్న కృషితోనే డంపింగ్ యార్డ్ పీడ విరగడయింది



## ఈ ప్రాంత ప్రజలుగా ఆయనకు రుణపడి ఉంటాం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

## బిఆర్ఎస్ చేసిన తప్పిదం వల్లే ఈ గందరగోళ పరిస్థితులు

## డంపింగ్ యార్డ్ జేఏసీ అధ్యక్షుడు అంబటి ప్రభాకర్

## ప్రతిపక్షాలు కావాలనే కాంగ్రెస్ పై బురదజల్లేందుకు ప్రయత్నించాయి

## సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

## కొత్తూరు మున్సిపాలిటీలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెల్లడి

# షాద్‌నగర్ ఆర్టీసీ డిపోకు నూతన డీఎంగా ఎం. కరుణశ్రీ బాధ్యతలు స్వీకరణ

**నందిగామ, జూన్ 11(ప్రజాజ్యోతి);**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ షాద్‌నగర్ డిపో డీఎంగా పనిచేసిన ఉషా బదిలీపై జనగామ డిపోకు వెళ్లడంతో, షాద్‌నగర్ డిపోకు నూతన డిపో మేనేజర్‌గా ఎం. కరుణశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎం. కరుణశ్రీ గతంలో పరిగి, కామారెడ్డి, హైదరాబాద్-2 డిపోల్లో డీఎంగా విధులు నిర్వహించారు. అనుభవజ్ఞులైన ఆమె షాద్‌నగర్ డిపో అభివృద్ధికి కృషి చేస్తారని సిబ్బంది ఆకాంక్షించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిపో సిబ్బంది నూతన డీఎం కరుణశ్రీకు ఘన స్వాగతం పలికారు.



# ప్రజల పక్షాన పోరాటం ఆగదు - కేసులతో భయపడము

– డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 11( ప్రజా జ్యోతి):** రైతులకు యూరియా సరఫరా సక్రమంగా జరగాలనే డిమాండ్‌తో పోరాటం చేసిన నేపథ్యంలో, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌తో పాటు 15 మందిపై కేసులు నమోదు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ కేసు సంబంధంగా గురువారం వికారాబాద్ కోర్టుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డాక్టర్ మెతుకు ఆనంద్, రైతుల హక్కుల కోసం పోరాడినందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని ఆరోపించారు. దారూర్ మండలంలో బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన కేసులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఈ కాంగ్రెస్ ఉడత ఊపులకు, తాటాకు చప్పులకు మేము భయపడము. మీరు ఎన్ని కేసులు పెట్టినా, ప్రజల పక్షాన ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ తరపున పోరాటం కొనసాగిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. అక్రమ కేసుల ద్వారా ప్రశ్నించే గొంతును నొక్కివేయలేరని, రైతుల సమస్యలపై తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నొక్కిచెప్పారు. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ఉద్రిక్తతలకు దారితీసే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు

# శిథిలా వ్యవస్థకు చేరిన వాటర్ ట్యాంక్ పై స్పందించిన అధికారులు






ప్రజాజ్యోతి
శిథిలా వ్యవస్థకు చేరిన వాటర్ ట్యాంక్

**బషీరాబాద్ జూన్ 11 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం దామర్ చెడ్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శిథిలా వ్యవస్థకు చేరిన వాటర్ ట్యాంక్ పై ఇటీవల ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు ఈ నెల 06తేదీన ప్రజా జ్యోతి లో ప్రచురితమైన కథనాన్ని గమనించి సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో హైదరాబాదు నుంచి టెక్నికల్ టీం హెడ్ ప్రొఫెసర్ శాస్త్రి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ రత్న ప్రసాద్ దామర్ చెడ్ గ్రామానికి చేరుకొని పాఠశాల ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంకును పరిశీలించి ట్యాంక్ పరిస్థితి నిర్మాణం నాణ్యత భద్రత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులు తమ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు, విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు. వాటర్ ట్యాంక్ కి సంబంధించిన తుది నివేదికను అనంతరం తదుపరి చర్యలు చేపట్టి అవకాశం ఉందని, అధికారులు తెలిపారు. మైల్వార్, బషీరాబాద్, వాటర్ ట్యాంకులను కూడా పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏయి, డి ఈ డివిజన్, క్వాలిటీ చెకప్ ఆఫీసర్ ఆర్డబ్ల్యూఎస్ ,గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ రవికుమార్, వార్డ్ మెంబర్ నరేష్, వెంకటయ్య, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూడబ్ల్యూఐ-ఇన్‌వీడియో భాగస్వామ్యంతో ఏఐ ల్యాబ్




హైదరాబాద్, జూన్ 11 (ప్రజా జ్యోతి) : ప్రముఖ ఫిల్మ్, కమ్యూనికేషన్ అండ్ క్రియేటివ్ ఆర్ట్స్ విద్యాసంస్థ విజిలింగ్ వుడ్స్ ఇంటర్నేషనల (డబ్ల్యూడబ్ల్యూఐ), ఏఐ వీడియో ప్లాట్‌ఫామ్ ఇన్ వీడియో భాగస్వామ్యంతో ముంబై ఫిల్మ్‌సిటీ క్యాంపస్‌లో అత్యాధునిక 'డబ్ల్యూడబ్ల్యూఐ-ఇన్‌వీడియో ఏఐ ల్యాబ్'ను ఏర్పాటు చేయనున్నట్లు డబ్ల్యూడబ్ల్యూఐ స్థాపకుడు, చైర్మన్ సుభాష్ ఘయ్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇన్‌వీడియో వ్యవస్థాపకుడు, సీఈఓ సంకేత్ షా తోకలసి ఆయన ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు ఇన్‌వీడియో ఆధునిక ఏఐ టూల్స్‌తో పాటు 'ఏజెంట్ వన్' ఏఐ ఫిల్మ్‌మేకింగ్ ఏజెంట్ వినియోగంపై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కథన నిర్మాణం, కంటెంట్ సృష్టిలో ఏఐ వినియోగంపై ప్రాయోగిక అనుభవం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్ ఫిల్మ్‌మేకర్లను ఏఐ ఆధారిత సృజనాత్మక ప్రపంచానికి సిద్ధం చేయడంలో ఈ ల్యాబ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఏఐ టెక్నాలజీతో పాటు మానవ సృజనాత్మకతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలనే ఉమ్మడి లక్ష్యంతో ఈ భాగస్వామ్యం కుదిరిందని పేర్కొన్నారు.

# పట్టణాభివృద్ధి వేగవంతం చేయాలి

– మున్సిపల్ అధికారులకు కలెక్టర్ దీపక్ తివారి ఆదేశాలు



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 11( ప్రజా జ్యోతి):** జిల్లాలోని వికారాబాద్, పరిగి, కొడంగల్, తాండూర్ మున్సిపాలిటీల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పన, ప్రజా సేవల అమలుపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో చేపడుతున్న రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పార్కులు, తాగునీటి సరఫరా వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ తో పాటు వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల శుభ్రతపై ముందస్తు చర్యలు చేపట్టి, ఎక్కడా నీరు నిల్వ కాకుండా చూడాలని సూచించారు. అలాగే ఫాగింగ్ మిషన్లు, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించి, మున్సిపల్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వాటర్ ట్యాక్స్, షాపింగ్ కాంప్లెక్స్ ట్యాక్స్ బకాయిలు అధికంగా ఉన్నాయని పేర్కొంటూ, ప్రజలు వెంటనే చెల్లించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జడ్పి సీఈఓ సుధీర్, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు విక్రమ్ సింహా రెడ్డి, బలరాం నాయక్, మల్లేష్, రాకేష్ రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఅవుట్‌లో పర్యటించిన లోకాయుక్త కోర్టు నిజనిర్ధారణ కమిషన్

డిప్యూటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి ఇన్స్పెక్టర్ మహేందర్







**ఉప్పల్, జూన్ 11,( ప్రజా జ్యోతి ) :** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ లో ఏళ్లకొద్ది నెలకొన్నటువంటి పలు తీవ్రమైన సమస్యలపై ఆయా ప్రభుత్వాల పెద్దల వద్ద,ఆయా శాఖల అధికారుల వద్దకు తిరిగి తిరిగి అలసి విసిగిపోయి 2024 వ సంవత్సరంలో లోకాయుక్త కోర్టును ఆశ్రయించిన ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ఫిర్యాదు మేరకు బాధ్యులుగా ఉన్న హెచ్ఎండిఏ జిహెచ్ఎంసి అధికారులతో అసోసియేషన్ సభ్యుల సమక్షంలో నిజనిర్ధారణ కమిషన్ అధికారులు లేఔట్ లో సమస్యల గురించి నిశిత పరిశీలన, లేఔట్ లో పలు సమస్యల పరిష్కారానికై కొంతమంది పెద్దల న్యాయ సలహాల మేరకు లోకాయుక్త కోర్టును ఆశ్రయించిన అసోసియేషన్ సభ్యులు హెచ్ఎండిఏ ను, జిహెచ్ఎంసిని బాధ్యులను చేస్తూ ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు తదుపరి లోకాయుక్త కోర్టు ఫిర్యాదారునీ వాదనలకు అనుమతి ఇచ్చి పలు వాయిదాలకు ఆహ్వానించింది. అసోసియేషన్ సభ్యులు పలు వాయిదాలకు హాజరయ్యి లేఔట్ లో సమస్యల తీవ్రతను కోర్టు వారికి వివరించడం జరిగింది. సమస్య ను తెలుసుకున్న లోకాయుక్త కోర్టువారు బాధ్యులుగా చేర్చబడిన హెచ్ఎండిఏకి, జిహెచ్ఎంసికి, నోటీసులు పంపించి వారి తరపున వివరణ కోరడం జరిగింది.ఈ వాయిదాలు జరుగుతున్న నేపథ్యంలోనే లోకాయుక్త కోర్టు వారు జోక్యం చేసుకొని ఇరువురి శాఖలపై ఆగ్రహించిన తదుపరి (హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి) కొంత హడావుడి చేసి సమస్యలపై శ్రద్ధ పెట్టినట్లు కొంతమేరకు రోడ్లు బ్లాక్ టాప్ వేయడం, పొంగిపోయే డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ ను బాగు చేయటం, కొంతమంది పారిశుద్ధ్య కార్మికులను నియమించడం, కొత్త వీధి దీపాలు అమర్చడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. దీనికి అనుగుణంగా గురువారం లోకాయుక్త కోర్టు డిప్యూటీ డైరెక్టర్ జైపాల్, లోకాయుక్త ఇన్స్పెక్టర్ మహేందర్ , లేఔట్ లో ప్రస్తుత పరిస్థితులను అసోసియేషన్ సభ్యుల సమక్షంలోపరిశీలించడం జరిగింది. ఈ పరిశీలన నేపథ్యంలో జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ డిసి శైలజ , టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి , హెచ్ఎండిఏ డి ఈ సత్య ప్రసాద్ భగయత్ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత



**దౌల్తాబాద్ జూన్ , 11(ప్రజాజ్యోతి):** దౌల్తాబాద్ మండలం లోని రైతు వేదిక కార్యాలయం లో తాసిల్దార్ వెంకటస్వామి మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల చేతుల మీదుగా లక్ష్మీ కళ్యాణం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ వెంకటస్వామి ,మరియు దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరన్న ,నందరం రాజశేఖర్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచ్లు మాజీ ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొనరు.

# విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి -కేసు నమోదు చేసిన పోలీసులు



**తాండూరు జూన్ 11 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం జిన్గుర్తి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తుంగుల జగన్,(50) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన అజ్మత్ అలీ పొలంలో పంటల సాగు కోసం ఏర్పాటు చేసే నీటి సరఫరా పైపులైన్ మరమ్మత్తు పనుల కోసం మని వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న కరణ్ కోట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించారు. వివరాల్లోకి వెళితే జినుగుర్తి అనుబంధ గ్రామం జినుగుర్తి తాండ సమీపంలోని ఓ పొలంలో నీటి పైపులైన్ మరమ్మత్తు పనుల కోసం ఒక్కరోజు కూలీగా వెళ్లిన తుంగల జగన్ కు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. జరిగిన సంఘటనపై విచారణ చేపట్టేందుకు కరణ్ కోట్ ఎస్సై వినోద్ ఆదేశాల మేరకు అక్కడికి వెళ్లిన పోలీసులు జరిగిన ఘటనపై విచారణ చేపట్టారు. అనంతరం శవాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతురాలి భార్య అనసుజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పోలీసుల కళ్ళు గప్పి ఆత్మహత్యాయత్నం చేసుకున్న కిలాడి లేడి మృతి

-ఊపిరి పీల్చుకున్న కొందరు మహిళలు
-పోలీసులకు దొరికిపోవడంతో తప్పించుకునే ప్రయత్నంలో విఫలం
-బాత్రూం కని వెళ్లి యాసిడ్ సేవించిన మహిళ నేరస్తురాలు
-హైదరాబాద్ లోని ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి



**తాండూరు జూన్ 11 వికారాబాద్ జిల్లా** తాండూరు నియోజకవర్గంలోని యాలాల, బషీరాబాద్ పోలీసు స్టేషన్ ల పరిధిలో మిస్సింగ్ అయిన ఇద్దరు మహిళలు హైదరాబాద్ శివారు ప్రాంతం మొయినాబాద్ సమీపంలోని ఓ ఫామ్ హౌస్ దగ్గర గల నిర్మానుష్య ప్రాంతంలో అద్దెకు గురైనట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు మహిళలను హత్య చేసి తప్పించుకుని తిరుగుతున్న కిలాడీ లేడి ఖరీమాబి అనే నేరస్తురాలు రూరల్ పోలీసులకు దొరికిపోవడంతో తప్పించుకునేందుకు విఫల ప్రయత్నం చేసింది. ఈ ఘటన విషయమై సీరియస్ గా తీసుకున్న రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పరిధిలోని ముడిమ్యాల కంచిలో ఇద్దరు మహిళల అస్తిపంజరాలను స్వాధీనం చేసుకొని ముగ్గురు నేరస్తులను అదుపులోకి తీసుకున్నారు. అందులో ప్రధాన నిందితురాలైన ఖరీమాబీ ఎలాగైనా పోలీస్ ల నుంచి తప్పించుకునా లనే ప్రయత్నంలో భాగంగా పోలీసుల కళ్ళు కప్పి కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ లోని బాత్రూంకు వెళ్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన తాండూరు రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి హుటా హుటిన పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందించి హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ 24 రోజులపాటు చికిత్స పొందుతున్న నేరస్తురాలు ఖరీమా బి బుధవారం రోజు మృతి చెందినట్లు పోలీసుల ద్వారా సమాచారం. తాండూరు పట్టణానికి చెందిన ఖరీమా బి అనే మహిళ చేసిన హత్యలు ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడంతో పోలీసులకు సవాలుగా మారింది. ఈ కేసును సీరియస్గా తీసుకున్న రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి అప్పట్లో తన సిబ్బందితో కలిసి కేసును పూర్తిస్థాయిలో చేదించేందుకు విశ్వప్రయత్నం చేశారు. కానీ ప్రధాన నేరస్తురాలుగా ఉన్న ఖరీమాబీ పోలీసుల కళ్ళు కప్పి ఆత్మహత్యాయత్నం చేసుకొని చివరకు మృత్యువుతో పోరాడి బుధవారం రోజు తుది శ్వాస విడిచినట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు జంట హత్య కేసులపై విచారణ ముమ్మరం చేశారు.

# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ జూన్ 11(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు అదేవిధంగా మల్లంపేట్ గ్రామ వీరాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ ప్రెసిడెంట్ ఎంబరీ ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ మాదాస్ నవీన్, జనరల్ సెక్రెటరీ మాదాస్ నర్సింగరావు, జాయింట్ సెక్రెటరీ కుంట్ల నందు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు షామీర్పేట్ హనుమంతరావు, చింతకుంట్ల దేవేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ స్కీమ్‌కు 10 సంవత్సరాలు పూర్తి





దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ
దివ్యాంగుల సంక్షేమం కోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తా
కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ స్టేట్ సీనియర్ సిటిజన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు పి. రామచంద్రయ్య ఆధ్వర్యంలో అన్నపూర్ణ స్కీమ్ ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు నెలకు సరిపడే నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దివ్యాంగుల సంక్షేమం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే రామచంద్రయ్య తో కలిసి త్వరలో మరింత పెద్ద స్థాయిలో సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, మహిళా అధ్యక్షురాలు కవిత, సుజాత గౌడ్, పారిజాత, స్వాతి ముదిరాజ్, సీనియర్ నాయకులు దారం వెంకటేశం గుప్త, స్థానిక నాయకులు మహంకాళి సూర్యనారాయణ, జేరుపోతుల రవీందర్ రావు, ఎడ్ల ప్రభాకర్, దారం సతీష్ గుప్తా, దండు కుమార్, ముత్యాల మురళీధర్, మల్లారెడ్డి, నర్ర దేవేందర్ రెడ్డి, మొగుడంపల్లి కిరణ్ గుప్తా, కందుల రమేష్, సోషల్ మీడియా అధ్యక్షులు మొహమ్మద్ బాబా బాలానగర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు సూర్య ప్రకాష్, కోరపాటి తదితరులు పాల్గొన్నారు. అలాగే బాలానగర్ ప్రాంతానికి చెందిన దివ్యాంగులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి నాయకులకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది

బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మీరు చేసింది ఏమీ లేదు
అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది
కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**కూకట్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ భవన్ లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ప్రధానంగా అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీకి తోత్తులుగా మారి ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి నాయకులు ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఇవ్వడం సోచినీయంగా ఉందని, ప్రజల ఆగ్రహానికి గురి కావద్దని హితవుపలికారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన ఫ్లై ఓవర్లు, అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణాలు, నాలాల అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ ఏర్పడి రెండున్నర సంవత్సరాలైనా కూడా ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని, ఆనాడు చేసిన పనులకు మళ్లీ శంకుస్థాపన చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లిందని ఎద్దేవా చేశారు. మూసీ నది ప్రక్షాళన అంటూ గత రెండున్నర ఏళ్ల నుంచి చెప్పడమే తప్ప కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని, మహిళకు తులం బంగారం ఇస్తామని అబద్ధపు హామీలు చెప్పి ప్రభుత్వం లోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా కూడా ఒక్క హామీ నిలబెట్టుకోలేకపోవడం.. ప్రజల్లో ఆగ్రహానికి గురిచేస్తుందని, రాబోయే రోజుల్లో ప్రజల చేత గట్టి బుద్ధి చెప్పించుకునే రోజు దగ్గరలోనే ఉందని మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి తోత్తులుగా మారి, ధైర్యం లేక ఏ పార్టీలో ఉన్నామో కూడా చెప్పుకోలేని స్థితిలో కొంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారని ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో రాజీనామాలు చేసి తిరిగి గెలవాలని, దీనికి తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో ఇటువంటి వారికి తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని ఆయన తెలిపారు.

# ఆర్జీకే చిరు వ్యాపారులకు అండగా ఉంటాం: కొలాన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూన్ 11 ప్రజా జ్యోతి. (ప్రతినిధి):** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) సముదాయంలో గత 18 సంవత్సరాలుగా జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల షాపులను తొలగించవద్దని కోరుతూ ఆర్జీకే నాయకులు, వ్యాపారులు గురువారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలాన్ హన్మంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ, ఆర్జీకే సముదాయంలో సుమారు 1,779 కుటుంబాలు,దాదాపు 7 వేల మంది జనాభా నివసిస్తున్నప్పటికీ స్థానికంగా షాపింగ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ప్రజలు నిత్యావసర వస్తువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద లబ్ధిదారుల కుటుంబాలు చిన్నచిన్న (డబ్బులు) షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. అయితే ఇటీవల జీసీఎంసీ అధికారులు షాపులను తొలగించాలని హెచ్చరించడం వల్ల వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా షాపులను తొలగించవద్దని, తమ జీవనాధారాన్ని కాపాడాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన కొలాన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ చిరు వ్యాపారుల షాపులను తొలగించడం సరికాదన్నారు. గతంలో హౌసింగ్ బోర్డు, జీహెచ్ఎంసీ అధికారులతో చర్చించి షాపులను తొలగించకుండా ప్రహరీ గోడ నిర్మించేలా చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఆర్జీకేలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు కబ్జాదారులు కాదని, స్థానిక లబ్ధిదారులేనని పేర్కొన్నారు. అసలైన భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, నిరుపేద చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులకు సూచించారు. ఒకవేళ షాపుల తొలగింపునకు ప్రయత్నిస్తే సహించేది లేదని, చిరు వ్యాపారుల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గణేష్, ఆర్జీకే నాయకులు లక్ష్మణ్ రావ్, యువరాజ్, శ్రీనివాస్ రెడ్డి, చిరు వ్యాపారులు వెంకటేష్, నాగభూషణం, మహేష్, శ్రీనివాస్,కోటేశ్వరరావు, జయమ్మ,శ్రీశైలం,చంద్రశేఖర్, పీవీఆర్, సత్యనారాయణ, అప్పారావు,మొయిన్, తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తిని తగ్గించేందుకే ఫీల్ ద జైలు

జైలు మ్యూజియం సందర్శించిన వైపీసీ బృందం



**హైదరాబాద్** నేటి సమాజంలోని యువతీ, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులలో నేరపూరితమైన ఆలోచనలు రాకుండా, మానవతా విలువలు గల సమాజాన్ని ఏర్పరిచేలా ఉండేందుకే ఫీల్ ద జైలు కార్యక్రమాన్ని ప్రారంభించామని చంచల్‌గూడ జైలు సూపరిండెంట్ శివకుమార్ గౌడ్ అన్నారు. గురువారం చంచల్‌గూడ జైలులోని జైలు మ్యూజియం, ఫీల్ ది జైలు కేంద్రాన్ని యూత్ ఫర్ యాంటీ కరప్షన్, ముందడుగు సంస్థలు సందర్శించాయి. బ్రిటిష్ కాలం నుంచి నిజాం కాలం వరకు ఉన్న జైలు నమూనాలు, అప్పటి శిక్షలు అద్భుతంగా అందరికి అర్థమయ్యే రీతిలో మ్యూజియంలో పొందబరిచారు. ఫీల్ ది జైలు కేంద్రంలో ఖైదీ జీవన విధానం, జైలు స్థితిగతులు, జైలు జీవితం ఏలా ఉంటుందనే విషయాలు అన్నితెలుసుకునే విధంగా ఉందని పొందర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. నేటి విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు ఈ రెండింటిపై పూర్తి అవగాహన చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొన్నె దేవేందర్, కొమటి రమేష్‌బాబు, గీతా రెడ్డి, డా. స్నిగ్ధ, డా. శ్రీవాణి, ప్రగతి, గంగాధర్, ప్రశాంత్, నర్సింగం, అక్షయ్ కుమార్, గిరి పోతరాజు, వేణు, అద్వైత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా డీఏపీ

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి



**చేవెళ్ల జూన్ 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని చేవెళ్ల సహకార సంఘం సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి తెలిపారు. సహకార సంఘం గోదాంలో యూరియా, డీఏపీ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యూరియా అవసరమున్న రైతులు తప్పనిసరిగా డీఏపీ ఫార్మ్ వర్క్ ఫర్టిలైజర్ సెల్ యాప్ ద్వారా నమోదు చేసుకుని ఎరువులు పొందాలని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల సరఫరా చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు జంగన్నోళ్ల అశోక్, సొసైటీ సిబ్బంది వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనతోనే మహిళా సంక్షేమానికి బాటలు

సంజీవయ్య నగర్‌లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ
సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోంది : జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, జూన్ 11.(ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ పాలనతోనే మహిళా సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జంపన ప్రతాప్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా గురువారం కంటోన్మెంట్ ఒకటో వార్డు చిన్నతోకట్ట సంజీవయ్య నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మహిళా కోఆర్డినేటర్ మంజుల రెడ్డి, స్థానిక బస్తీ ప్రతినిధులు డీఎం అశోక్ కుమార్ యాదవ్, రామారావు, వరదరాణి, వందన, హరికృష్ణ తదితరులతో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం సమర్థవంతంగా పథకాలను అమలు చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు.కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గంలోని ప్రతి మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అహర్నిశలు బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలు జంపన ప్రతాప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జంపన యువసేన ప్రతినిధులు టీటీడీ ప్రవీణ్, వరప్రసాద్, ముఖేష్ యాదవ్, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు షంబిపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అరటికాయల భాస్కర్ బృందం




**ఉప్పల్, జూన్ 11, ( ప్రజా జ్యోతి ):** బి ఆర్ ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు షంబిపూర్ రాజు ఎంఎల్సీ ని బి ఆర్ ఎస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ ఆధ్వర్యం లో బి ఆర్ ఎస్ పార్టీ నికార్సైన సీనియర్ నాయకులు కలిసి ఉప్పల్ 10వ డివిజన్ పార్టీ యొక్క స్థితిగతులను వివరిస్తూ మొన్న పెట్టిన ప్రెస్ మీట్ లోని అంశాలను కులశీకషంగా వివరించడం జరిగింది ఎం ఎల్ సి శంభీపూర్ రాజు స్పందిస్తూ మన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టీ ఆర్ కు చెప్పి రాబోయే రోజుల్లో 10వ డివిజన్ లో పార్టీ బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి,మాజీ ప్రదాన కార్యదర్శి సోమసాని ప్రవీణ్ సోషల్ మీడియా మాజీ అధ్యక్షుడు వేముల వెంకట్ రెడ్డి,మాజీ ఉపాధ్యక్షుడు అన్న వెంకటేష్,మాజీ జాయింట్ సెక్రటరీ సురవి సత్యపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ యువజన అధ్యక్షుడు అరటికాయల వంశీ ముదిరాజ్,బీసీ సెల్ మాజీ ప్రదాన కార్యదర్శి మురళి, సంయుక్త కార్యదర్శి తుమ్మలపల్లి యాదగిరి రెడ్డి లు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఆత్మ రక్షణలో శిక్షణ అందిస్తున్న సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్





**ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రతను పెంపొందించే విధంగా శిక్షణ అందివ్వడం అభినందనీయం**

**పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి**

**కూకట్ పల్లి, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, ఆత్మ రక్షణ పెంపొందించే విధంగా మార్షల్ ఆర్ట్స్ ను శిక్షణ ఇవ్వడం అభినందనీయమని పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డినగర్ లోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్, బ్లాక్-బి, రోడ్ నెం.1 ఆవరణలో కట్సుకి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే, కుంగ్ఫు, కర్ర సాము, నన్చుక్ తదితర ఆత్మరక్షణ విద్యల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరికీ సోమవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజూ ఉదయం 6.00 గంటల నుంచి 8.00 గంటల వరకు ఈ శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులను సీతా అయ్యర్ సమర్థవంతంగా నిర్వహిస్తూ, విద్యార్థులకు ఆత్మరక్షణ తోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రతను పెంపొందించే విధంగా శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు ప్రదర్శించిన మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలను వీక్షించిన అతిథులు వారి ప్రతిభను అభినందిస్తూ, ఇటువంటి శిక్షణలు యువతలో ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవన విధానానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరింత మంది చిన్నారులు, యువత, మహిళలు ఈ శిక్షణ తరగతుల్లో చేరి ఆత్మరక్షణ విద్యలను నేర్చుకొని తమ జీవితంలో ఉపయోగించుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. జీవన్ సూర్య, సీనియర్ మార్షల్ ఆర్ట్స్ ప్రతినిధులు, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీత





**ఉప్పల్,జూన్ 11,( ప్రజా జ్యోతి ) :** రాత్రనక పగలనక కాలనీల బస్తీల అభివృద్ధి కొరకై కృషి చేస్తున్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్ నీ అభినందించిన శ్రీనగర్ కాలనీ వాసులు బీరప్ప గడ్డ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో అధ్యక్షులు ఓం ప్రకాష్ అభ్యర్థన మేరకు కాలనీలోని పలు సమస్యలపై పర్యటిస్తూ సమస్యలను గుర్తించడం జరిగింది . కాలనీ వాసులతో పర్యటిస్తూ కాలనీలో నెలకొన్న సమస్యల ను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తేవడం జరిగింది. కొన్ని వీధుల్లో నూతనంగా నిర్మించాల్సిన స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ల అవసరాన్ని, అదేవిధంగా కొన్ని వీధుల్లో బాగా పాడైపోయిన సిసి రోడ్ల స్థానంలో నూతన సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం కోసం కొన్ని వీధుల్లో నూతన మంచినీళ్ల పైప్ లైన్ ఏర్పాటు చేయాలని కాలనీలోని కొన్ని చౌరస్తాలలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ కాలనీ పర్యటనలో భాగంగా వివరించిన సమస్యలన్నిటికీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో నిధులు వెచ్చించి వీలైనంత తొందరలో పనులన్నీ పూర్తి చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.
రాత్రనక పగలనక అహర్నిశలు కాలనీల బస్తీల అభివృద్ధి కొరకు నిర్విరామంగా నిరంతరంగా ప్రజలలో ఉంటూ ప్రజాసమస్యలు తెలుసుకుని వారి పరిష్కారం దిశగా కృషి చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ను శ్రీనగర్ కాలనీ సభ్యులు అభినందిస్తూ వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాసేవతో పాటు దైవసేవలోనూ ముందంజలో వై. రవీందర్ యాదవ్

**అక్కివేనిగూడ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత**



**కొత్తూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని అక్కివేనిగూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ రూ.30,116 నగదు విరాళాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి సూచనలు, ఆశీస్సులతో దేవాలయ నిర్మాణ కార్యక్రమానికి తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలు మరియు ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్న శ్రీ హనుమాన్ దేవాలయం భక్తులకు ఒక పవిత్ర క్షేత్రంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ విరాళం అందజేసినందుకు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**





**కుత్బుల్లాపూర్, జూన్ 11 (ప్రజా జ్యోతి) :** టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు సుధీర్ రెడ్డి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ అజయ్ రాజు, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి నర్సారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పేదలకు అండగా ఉచిత వైద్య సేవలు

**- వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి**



**చేవెళ్ల జూన్ 11(ప్రజా జ్యోతి):** ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఇబ్రహీంపల్లిలో స్వర్గీయ ఫైండ్ల గోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థం కాంటినెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ జగదీష్‌కుమార్ నేతృత్వంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని 150 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు. శిబిరంలో రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, కంటి, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని సూచించారు. కౌన్సిలర్ ఫైండ్ల మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్‌లో కూడా కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ధర్మన్నగూడ సర్పంచ్

**ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన సర్పంచ్**

**అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరికలు**

**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**

**సంక్షేమ పథకాలతో జనాదరణ పొందుతున్న కాంగ్రెస్**

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో చేరికలు**



**యాచారం, జూన్ 11 (ప్రజాజ్యోతి):** సంక్షేమ పథకాల లబ్ధి అర్హులందరికీ చేర్చుతుండడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింత ఆదరిస్తున్నారని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి జనాదరణ మరింత పెరుగుతోందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చెప్పారు. ధర్మన్నగూడ సర్పంచ్ పండుగ పద్మావతి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటె శ్రీశైలం, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్పంచ్ పద్మావతి బాలరాజ్ దంపతులు గురువారం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమంలో సమతూకాన్ని పాటిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. ఈ క్రమంలోనే అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మస్కు నరసింహ, గడ్డమల్లయ్యగూడా సర్పంచ్ అచ్చన మంగా జంగయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌చేంజ్ ఆఫర్ ప్రారంభించిన పిజన్




**హైదరాబాద్:** భారతదేశంలోని ప్రముఖ కిచెన్ మరియు హోమ్ అప్లయెన్స్ కంపెనీలలో ఒకటైన, అలాగే ప్రసిద్ధ పిజన్ కుక్‌వేర్ ఛ కిచెన్ అప్లయెన్స్ బ్రాండ్‌ను తయారు చేసే స్టవ్ క్రాఫ్ట్ లిమిటెడ్ తన తాజా ఎక్స్‌చేంజ్ ఆఫర్‌ను ప్రారంభించింది. ఈ పథకం కింద, వినియోగదారులు ఏ బ్రాండ్‌కు చెందిన పాత కుక్‌వేర్ మరియు కిచెన్ ఉపకరణాలను, అవి ఏ స్థితిలో ఉన్నా, మార్పిడి చేసి ఆధునిక పిజన్ ఉత్పత్తుల విస్తృత శ్రేణిని గరిష్టంగా 50% వరకు ఆకర్షణీయమైన తగ్గింపుతో కొనుగోలు చేయవచ్చు. ఈ ఆఫర్ దేశవ్యాప్తంగా ప్రముఖ కుక్‌వేర్ మరియు కిచెన్ అప్లయెన్స్ దుకాణాలతో పాటు 330కు పైగా పిజన్ ఎక్స్‌క్లూజివ్ అవుట్‌లెట్లలో అందుబాటులో ఉంది. ఈ ఆఫర్ గురించి రాజేంద్ర గాంధీ, మేనేజింగ్ డైరెక్టర్, స్టోవ్‌క్రాఫ్ట్ లిమిటెడ్ మాట్లాడుతూ "ప్రతి ఇంటిలో వంటగది అత్యంత ఎక్కువగా ఉపయోగించే ప్రదేశాలలో ఒకటి. అయినప్పటికీ, అనేక ఇళ్లలో పాత కుక్‌వేర్ మరియు ఉపకరణాలను ఇంకా ఉపయోగిస్తూనే ఉన్నారు. 'ఎక్స్ కో కరో ఎక్స్ఛేంజ్ ' ఆఫర్ ద్వారా వినియోగదారులకు సులభమైన మరియు అందుబాటులో ఉండే అప్‌గ్రేడ్ అవకాశాన్ని కల్పించాలని మేము భావించాము అన్నారు.

## పారాగాన్ ఫుట్‌వేర్ కొత్త తరం రిటైల్ స్టోర్ ప్రారంభం




**హైదరాబాద్:** భారతదేశంలోని ప్రముఖ పాదరక్షల బ్రాండ్లలో ఒకటైన పారాగాన్ ఫుట్‌వేర్, తెలంగాణలోని షాద్‌నగర్‌లో తన కొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించడం ద్వారా తదుపరి తరం రిటైల్ స్టోర్ ఫార్మాట్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఇది వినియోగదారులకు నేరుగా చేరువ కావడం, స్టోర్‌లో షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడం మరియు వేగంగా పెరుగుతున్న జెన్ జి మరియు యువ పట్టణ వినియోగదారుల విభాగాన్ని ఆకర్షించడం లక్ష్యంగా తీసుకున్న వ్యూహాత్మక అడుగు. స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా పారాగాన్ ఫుట్‌వేర్ రిటైల్, ఫ్రాంచైజ్ ఛ మానవ వనరుల ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నఖుల్ జోసెఫ్ మాట్లాడుతూ: "మేము పాదరక్షల స్టోర్ అనుభూతిని పూర్తిగా కొత్తగా ఆవిష్కరిస్తున్నాం. ఇది కేవలం షాపింగ్ చేసే స్థలం మాత్రమే కాదు; నేటి యువత యొక్క ఉత్సాహం, వ్యక్తిత్వం మరియు సృజనాత్మకతను ప్రతిబింబించే ప్రదేశం. మా కొత్త రిటైల్ గుర్తింపు పారాగాన్ పోర్ట్‌ఫోలియోలోని ఉత్తమ ఉత్పత్తులను ఒకే చోట అందిస్తుంది అన్నారు.

# ఎమ్మెల్యే శంకరన్న కృషితోనే డంపింగ్ యార్డ్ పీడ విరగడయింది

కొత్తూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషివల్లే డంపింగ్ యార్డ్ పీడ విరగడైందని కాంగ్రెస్ పార్టీ కొత్తూరు మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి అన్నారు.డంపింగ్ యార్డ్ సిద్దాపూర్ కు వస్తుందని తమకు పత్రికల ద్వారానే తెలిసిందని శేఖర్ రెడ్డి చెప్పారు.అప్పటి నుంచి తాము ఎమ్మెల్యే పై ఎంతో ఒత్తిడి తెచ్చామని అన్నారు. అయిన ఎమ్మెల్యే ఎంతో ఓపికగా మా సమస్యను పరిష్కరించాలని ఈ పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఆయనకు రుణపడి ఉంటారని చెప్పారు.ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ గెలవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని చెప్పారు.లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టుతో సహా డంపింగ్ యార్డ్ సమస్య కూడా శంకరన్న వల్లే పరిష్కరించబడిందని చెప్పారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాటు వల్లే డంపింగ్ యార్డ్ సమస్య వచ్చి పడిందని డంపింగ్ యార్డ్ జేఏసీ అధ్యక్షుడు అంబటి ప్రభాకర్ అన్నారు.టీజీఐసీకి ఈ ప్రాంత రైతులు భూములు ఇచ్చినప్పుడు అందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం జనరల్ అని రాయడం వల్లే డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వచ్చిందని చెప్పారు. అప్పుడే ఈ భూములు వేటి కోసం కేటాయిస్తున్నాము ఆ ప్రభుత్వం చెప్పి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలందరూ పొల్యూషన్ లేని పరిశ్రమలు పెట్టాలని కోరుకుంటున్నామని ఆయన చెప్పారు.

**కావాలనే ప్రతిపక్షాలు కాంగ్రెస్పై బురద చల్లాయి**

**సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**

ప్రతిపక్షాలు కాంగ్రెస్పై డంపింగ్ యార్డ్ విషయంలో లేనిపోని నిందలు మోపారని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ విమర్శించారు. ప్రభుత్వంలో కాంగ్రెస్ ఉన్నందున కాంగ్రెస్పై ఏ ఆరోపణలు చేసిన నిజమవుతాయని వారు నమ్మారన్నారు.కానీ ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ పరిష్కరించిందని చెప్పారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు అనవసర నిందలను కాంగ్రెస్ పార్టీపై వేయొద్దని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమార స్వామి గౌడ్, సర్పంచులు గోవింద్ నాయక్, మంకాల శ్రీశైలం,మాజీ ఉపసర్పంచ్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య,ఆకుల జ్ఞానేశ్వర్, సిద్దు గౌడ్, విశాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్టు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్11(ప్రజాజ్యోతి)** పెద్ద అంబర్పేట్ పరిధిలోని తార కన్వెన్షన్ లో అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి చేతులమీదుగా చెక్కులను అందజేయడం జరిగింది. 4 కోట్ల 46 వేల 400 రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు.ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్టు సర్పంచ్ మందు గుల విజయ శ్రీశైలం గౌడ్ చొరవతో ఎమ్మెల్యే గారి సహకారంతో తమకు లబ్ధి చేకూరిందని హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, తాసిల్దార్ సుదర్శన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వందల కోట్ల విలువైన భూమిపై మోసపూరితంగా గోడ నిర్మాణ అనుమతులు పొందారు

**.డివిజన్ బెంచ్ ఉత్తర్వులను పక్కనబెట్టి భూకబ్జాకు యత్నం చేస్తున్నారని ఆరోపణ**

**. సీసీఎల్ఏ అప్పీల్స్‌లో పెండింగ్‌లో ఉన్న భూమిపై ప్రెస్‌క్లబ్‌లో వివరణ**

**బోయిన్ పల్లి, జూన్ 11( ప్రజా జ్యోతి):** బాలానగర్ మండలం హష్మత్‌పేట్ గ్రామంలోని సర్వే నెం.57 భూమి, అలాగే తిరుమలగిరి మండలం తోకట్ట గ్రామంలోని సర్వే నెం.157/1 భూములకు సంబంధించి కొనసాగుతున్న సర్వే వివాదం (ఓవర్‌ల్యాపింగ్ డిస్ప్యూట్)పై గురువారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పలు ఆరోపణలు చేశారు. సంబంధిత భూమి వ్యవహారం ప్రస్తుతం సీసీఎల్ఏ అప్పీల్స్ (కేస్ నంబర్ .పి3/622/2003) ముందు పెండింగ్‌లో ఉందని, 2013లో సీసీఎల్ఏ జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను 2014లో ఔా.చీశీ.64/2014 ద్వారా సవాలు చేసిన నేపథ్యంలో, గౌరవ హైకోర్టు డివిజన్ బెంచ్ సీసీఎల్ఏ అప్పీల్స్‌ను ఆశ్రయించాలని ఆదేశించిందని పేర్కొన్నారు. అంతకుముందు ూ.ా.చీశీ.5/2006లో 10 ఎకరాల వివాదాస్పద భూమిపై యథాతథ స్థితి (స్టేటస్ కో) ఉత్తర్వులు అమలులో ఉన్నాయని తెలిపారు.అయితే, డివిజన్ బెంచ్ ఉత్తర్వులను పక్కనబెట్టి, తప్పుడు సమాచారంతో ఔ్రా.చీశీ.9120/2016లో పొందిన సింగిల్ బెంచ్ ఉత్తర్వులను ఆధారంగా చేసుకొని వి. అశోక్ తదితరులు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నుంచి గోడ నిర్మాణ అనుమతులు పొందారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ఎంఎస్ మహేశ్వరి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ (మల్పాని గ్రూప్) ప్రమేయం ఉందని, ఇది బహిరంగ భూకబ్జా, గూండాయిజానికి నిదర్శనమని ఆరోపించారు. భూకబ్జాకు సంబంధించిన ఆధారాలు ఉన్న సీసీ కెమెరా డీవీఆర్‌ను పోలీసులు ఒక రోజు కోసం తీసుకెళ్లి నాలుగు రోజులుగా తిరిగి ఇవ్వలేదని, రెవెన్యూ శాఖ కూడా డివిజన్ బెంచ్ ఉత్తర్వులపై సరైన వివరణ ఇవ్వకుండా మోసపూరితంగా పొందిన కొత్త ఉత్తర్వుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని సూచిస్తోందని విమర్శించారు.ఇక ప్రభుత్వం స్వయంగా ఈ భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించిందని, మహమ్మద్ మొయిజుద్దీన్ ఖాన్ ఫిర్యాదు మేరకు రిజిస్ట్రేషన్ శాఖతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు గోడ నిర్మాణ అనుమతులు ఇవ్వవద్దని లేఖలు పంపినట్లు తెలిపారు. అలాగే 2016లో సీసీఎల్ఏ విచారణకు పిలిచిన సమయంలో వి. అశోక్ తదితరులు 2011 నాటి నివేదికలు, ఎన్‌వోసీలను ఆధారంగా చేసుకొని కౌంటర్ పిటిషన్లు దాఖలు చేశారని, అదే పత్రాలను హైకోర్టులో కూడా ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం అవే పత్రాలు సీసీఎల్ఏ అప్పీల్స్‌లో విచారణలో ఉన్నాయని తెలిపారు. హైకోర్టు రెండు డివిజన్ బెంచ్ ఉత్తర్వులు, రెండు సింగిల్ బెంచ్ ఉత్తర్వులు, అలాగే హైదరాబాద్ సిటీ సివిల్ అప్పీలేట్ కోర్టు ూ.ా.చీశీ.196/2017 (07-12-2023) ఉత్తర్వుల ప్రకారం ఆస్తి తమ స్వాధీనంలోనే ఉందని, మూడో వ్యక్తులకు లీజ్ డీడ్లు కూడా అమలులో ఉన్నాయని తెలిపారు. మరోవైపు ఇదే భూమిపై తెలంగాణ ప్రభుత్వం ా.+.జ.చీశీ.104/1989 కేసును దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

# ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా లట్టుపల్లి రమాదేవి

**తలకొండపల్లి,జూన్ 11 (ప్రజాజ్యోతి)**



రంగారెడ్డి జిల్లా ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన లట్టుపల్లి రమాదేవిజగ్గారెడ్డిని ఎంపిక చేసినట్లు గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రకటించారు.తలకొండపల్లి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఉన్న లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి చురుకుగా పార్టీలో పని చేస్తుండడంతో డిసిసి నిర్ణయం మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించినట్లు తెలిపారు.అధికారం ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న రమాదేవిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మహిళా అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలను మహిళలతో పాటు ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని రమాదేవి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతంకై గ్రామ గ్రామాన ప్రజలను చైతన్య పరుస్తూ కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వారు అన్నారు.ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.తనకు బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞత భావంతో మెలుగుతానని తనకిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని వారు అన్నారు.తనను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**బంజారాహిల్స్,జూన్11(ప్రజాజ్యోతి) :** నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కారిడార్ వరుసగా రెండవ రోజు సేవ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. నందమూరి బాలకృష్ణ అభిమానులు ,హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 240 మందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జంగా శ్రీధర్, సూర్యదేవర అవినాష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి బంజారాహిల్స్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సిబ్బంది సహకారం అందించారంటూ పేర్కొన్నారు. ఏ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీజీపీ ఆర్ బి వి ఆర్ ఆర్, అభిలాష బిషిత్, డీసీపీ రితిరాజ్, గారపాటి శ్రీనివాస్, వెనిగాల గోపాల కృష్ణ, నూకవరపు వేణు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు జంగా శ్రీధర్, సూర్యదేవర అవినాష్ తెలిపారు. బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నట్లు తెలిపారు.

# క్రీడా ఆధారిత సినిమా కథనంలోకి ఓమ్నిజెల్

**సోమాజిగూడ,జూన్11(ప్రజాజ్యోతి) :** సిప్లా హెల్త్ వారి ప్రముఖ నొప్పి నివారణ బ్రాండ్ అయిన ఓమ్నిజెల్, రామ్ చరణ్ మరియు జాన్వీ కపూర్ నటించిన, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు స్పోర్ట్స్ చిత్రం 'పెద్ది'తో తన ఇన్ ఫిల్మ్ భాగస్వామ్యాన్ని ప్రకటించిందని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓమ్నిజెల్ ఈ చిత్రంలో పలు సందర్భాలలో పొందుపరచబడిందని అన్నారు. ఇది ఒక క్రీడా ఆధారిత నేపథ్యంలో దాని ఉనికిని ప్రతిబింబిస్తుందన్నారు. పనితీరు మరియు స్థితిస్థాపకత అనే విస్తృత ఇతివృత్తాలకు అనుగుణంగా, ఇది చిత్రం యొక్క ప్రధాన క్రీడా సన్నివేశంలో కూడా కనిపిస్తుందన్నారు. సాంప్రదాయ మీడియాకు అతీతంగా కొత్త ఫార్మాట్‌లను అన్వేషించడానికి సిప్లా హెల్త్ చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ఈ భాగస్వామ్యం మరింత బలాన్ని చేకూరుస్తుందన్నారు. ముఖ్యంగా, సాంస్కృతికంగా మరింత లోతుగా పాతుకుపోయిన, స్థానికంగా ప్రాసంగికమైన వేదికలపై ఇది మరింత దృష్టి పెడుతుందని అన్నారు. అనంతరం శివమ్ పూరి మాట్లాడుతూ , "ప్రజలు తమ దైనందిన జీవితాలను గడిపే విధానంతో, అది క్రీడల ద్వారా అయినా లేదా సాధారణ దినచర్యల ద్వారా అయినా, నొప్పి మరియు దాని నుండి కోలుకోవడం అనేవి బలంగా ముడిపడి ఉంటాయి. సిప్లా హెల్త్‌లో, ఓమ్నిజెల్‌తో మా ప్రధాన లక్ష్యం నిరంతర కదలికకు మద్దతు ఇచ్చే పరిష్కారాలను రూపొందించడమే. క్రీడలు మరియు స్థైర్యంలో పాతుకుపోయిన 'పెద్ది', ఈ వాస్తవికతను చాలా సహజమైన రీతిలో ప్రతిబింబిస్తుందని అన్నారు.

# ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా లట్టుపల్లి రమాదేవి

**తలకొండపల్లి,జూన్ 11 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన లట్టుపల్లి రమాదేవిజగ్గారెడ్డిని ఎంపిక చేసినట్లు గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రకటించారు.తలకొండపల్లి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఉన్న లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి చురుకుగా పార్టీలో పని చేస్తుండడంతో డిసిసి నిర్ణయం మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించినట్లు తెలిపారు.అధికారం ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న రమాదేవిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మహిళా అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న పథకాలను మహిళలతో పాటు ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని రమాదేవి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతంకై గ్రామ గ్రామాన ప్రజలను చైతన్య పరుస్తూ కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వారు అన్నారు.ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.తనకు బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞత భావంతో మెలుగుతానని తనకిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని వారు అన్నారు.తనను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప్పనమోని తిరుపతయ్య ముదిరాజ్



**తలకొండపల్లి,జూన్ 11 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఉప్పనమోని తిరుపతయ్య ముదిరాజ్ గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవంచ నరసింహారెడ్డి(రాజు రెడ్డి) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఉప్పనమోని తిరుపతయ్య ముదిరాజ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు.అనంతరం ఉప్పనమెని తిరుపతయ్య ముదిరాజ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలు పట్ల ఆకర్షితులై కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి అభివృద్ధి పథకంలో ముందుకు నడుస్తుందని వారు కొనియాడారు.పేద ప్రజలకు న్యాయం చేసే పాలనను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదల కోసం సంక్షేమ పథకాల అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ముందుకు సాగుతుందని వారు కొనియాడారు.తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా,శ్యాంసుందర్ రెడ్డి,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ లు నరేందర్,అవురుచింతల రమేష్,కడారి రామకృష్ణ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవంచ శ్రీనివాస్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,మీసేవ మల్లేష్,రాజేందర్ తదితరులున్నారు.

# సిద్ధాపూర్‌కు డంపింగ్ యార్డ్ రానీయను

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఎమ్మెల్యే శంకరన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్**



**కొత్తూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** సిద్ధాపూర్‌కు డంపింగ్ యార్డ్ ఎట్టి పరిస్థితిలో రానీయానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.బుధవారం కొత్తూరులో ముదిరాజ్ భవన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ..కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో ప్రతిపాదిత చెత్త డంపింగ్ యార్డ్ (ఎకో టౌన్) ఏర్పాటుపై నెలకొన్న భయాందోళనలకు షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తన మార్క్ స్పష్టతతో చరమగీతం పాడారు.ప్రజల పక్షాన నిలిచిన ఆయన చొరవతో కొత్తూరు మండలంలో డంపింగ్ యార్డ్ రాబోవడం లేదనే తేలడంతో ప్రజలు హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నారని పెంజర్ల మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్ అన్నారు.?ఈ ప్రజా విజయం ఎమ్మెల్యే చారిత్రాత్మక హామీ నేపథ్యంలో ఎమ్మెల్యేకు మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్ ప్రత్యేక ధన్యవాదలు చెప్పారు.

# ఎమ్మెల్యే సహకారంతో లబ్ధిదారురాలికీ ఎల్ఓసి అందజేత



**తలకొండపల్లి,జూన్11 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కాలే రుక్కమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స నిమిత్తం ఎల్ఓసి కోసం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు తడిసిన ప్రదీప్ రెడ్డి సంప్రదించడంతో వారు ఇట్టి విషయం స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డికి తెలియచేయడంతో కాలే రుక్కమ్మ చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే సహకారంతో రూ. 1లక్ష50వేల రూపాయల మంజూరు చేయించడం జరిగింది. అట్టి కాఫీని గురువారం లబ్ధిదారురాలు కాలే రుకమ్మకు చౌదర్పల్లి గ్రామ సర్పంచ్ మేరీగే భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాలే మహేష్,తడసిన చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ బి.శ్రీనివాస్ రెడ్డి,కాలే కృష్ణయ్య,కాలె బసవలింగం,కాలే మల్లేష్,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయంలో ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

తమ్ముడి కళ్లముందే విషాదం.. బోరున విలపించిన సోదరుడు

బోయిన్‌పల్లి పోలీసుల దర్యాప్తు ప్రారంభం



**బోయిన్‌పల్లి, జూన్ 11.(ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్‌లో ఓ యువకుడు కార్యాలయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సౌరభ్ సింగ్ (25) రాజరాజేశ్వరి నగర్ రోడ్ నెం. 4/2లో ప్యాకర్స్ అండ్ మూవర్స్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. గత కొద్ది రోజులుగా మానసిక ఆందోళనతో బాధపడుతున్న అతడు గురువారం మధ్యాహ్నం కార్యాలయంలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బయటకు వెళ్లి తిరిగి వచ్చిన అతని తమ్ముడు కార్యాలయంలోకి వెళ్లి చూడగా, సౌరభ్ సింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. వెంటనే కిందకు దించినప్పటికీ అప్పటికే అతడు మృతి చెందినట్లు గుర్తించాడు. అన్న మృతదేహాన్ని చూసి తమ్ముడు బోరున విలపించడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకుని బోయిన్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

# సిటిజన్ కాలనీ రోడ్డు సమస్యపై కార్పొరేటర్‌కు వినతి



**అల్వాల్ జూన్:11 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ పరిధిలోని సిటిజన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు స్థానిక మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్‌ను కలిసి కాలనీలోని రోడ్ నెం. 10 సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఇటీవల రోడ్ నెం. 10లో డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేసిన అనంతరం రోడ్డు దెబ్బతినడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండే పరిస్థితి ఏర్పడిందని నివాసితులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, రహదారిని తక్షణమే పునరుద్ధరించి కొత్తగా నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ స్పందిస్తూ, నివాసితుల సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి వీలైనంత త్వరగా రోడ్డు అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ కాలనీ నివాసితులు ప్రసన్న కుమార్, భిక్షపతి రెడ్డి, నీలవేణి, విక్కీ తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ ను కలిసిన తలకొండపల్లి బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ శ్రీరామ్

**తలకొండపల్లి,జూన్11 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కేటీఆర్ అన్నారు. తలకొండపల్లి మండల బీఆర్ఎస్ యువ నాయకులు సోషల్ మీడియా వారియర్ బాణావత్ శ్రీరామ్ నాయక్ తన జన్మదినం పురస్కరించుకొని గురువారం తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ కార్యనిర్వాక అధ్యక్షులు కేటీఆర్ ను,అనంతరం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ లను మర్యాదపూర్వకంగా కలిసి తన జన్మదిన సందర్భంగా ఆశీర్వాదం తీసుకొవడం జరిగింది. అనంతరం తలకొండపల్లిలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న పనితీరును కేటీఆర్ తో చర్చించినట్లు తలకొండపల్లి సోషల్ మీడియా వారియర్ శ్రీరామ్ తెలిపారు.



# ఉప్పల్ డివిజన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పాలన 4399 రోజుల పూర్తి

**ఉప్పల్,జూన్ 11,(ప్రజా జ్యోతి):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ శాంతినగర్ కాలనీలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలన విజయవంతంగా 4399 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆదేశాల మేరకు, ఉప్పల్ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు భాజ జయరాం ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి, ప్రధాని నరేంద్ర మోదీ కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సురేఖ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మోదీ సుపరిపాలన గురించి బస్తీ వాసులకు వివరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని, అలాగే ఉప్పల్ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బలవంత్ చారి, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్, ఉపాధ్యక్షులు అంజి రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా, మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరేందర్, యువ మోర్చా అధ్యక్షులు ఆడెపు రమేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు శ్రీధర్ల జాన్, సోషల్ మీడియా కన్వీనర్ అభిరామ్, దళిత మోర్చా నాయకులు శివకుమార్, వినోద్, సిలివేరు సుదర్శన్, సతీష్, రామ్ నివాస్, రవితేజ, జస్ట్ బీర్ శేఖర్, యువ మోర్చా అధికార ప్రతినిధి వెంకట్ సాయి ముదిరాజ్, రాజేందర్, మహిళా మోర్చా నాయకురాళ్లు నవత, జ్యోతి, శారద, కోమలత, విజేత, పూజ, మాధవి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసిన గుజ్జుల మహేష్

**తలకొండపల్లి,జూన్ 11 (ప్రజాజ్యోతి)** తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్.సి.డి.ఎ) నూతన భవన కార్యాలయ ప్రారంభోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జల మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# ఆదర్శంగా నిలిచిన తలకొండపల్లి సర్పంచ్

- స్వయంగా గ్రామ పంచాయతీ చెత్త ట్రాక్టర్ నడిపి చేత్తను సేకరించిన సర్పంచ్
- సర్పంచ్ కు గ్రామ ప్రజల నుంచి అభినందనల వెల్లువ.

**తలకొండపల్లి,జూన్ 11 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా,అభివృద్ధి మరియు పరిశుభ్రతే ధ్యేయంగా తలకొండపల్లి గ్రామ సర్పంచ్ "కటికెల శేఖర్ యాదవ్"తన బాధ్యతను గురువారం వినూత్నంగా ప్రారంభించారు. సాధారణంగా సర్పంచ్ అంటే కేవలం ఆదేశాలు ఇవ్వడమే అనుకునే తరుణంలో,ఆయన స్వయంగా పంచాయతీ చెత్త ట్రాక్టర్ నడుపుతూ గ్రామంలో వీధుల వెంబడి తిరుగుతూ చెత్తను సేకరించారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత,సర్పంచిగా నేను నా బాధ్యత తీసుకున్నట్లే ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పదవి చేపట్టిన తర్వాత హంగులు ఆర్భాటాలకు పోకుండా,క్షేత్రస్థాయిలో పని చేస్తున్న సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ పనితీరును గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. భవిష్యత్తులో గ్రామాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతనని తలకొండపల్లి సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శేఖర్ యాదవ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# బాలికల వసతి గృహంలో చౌకీదార్ పోస్టు

- మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



**చేవెళ్ల జూన్ 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో చౌకీదార్ (వాచ్‌మెన్) పోస్టు భర్తీ చేయనున్నట్లు సీటీడబ్ల్యూ వార్డెన్ విజయలక్ష్మి తెలిపారు. బాలికల భద్రత, సంరక్షణ దృష్ట్యా అనుభవం కలిగిన మహిళలను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అర్హత, అనుభవ పత్రాలతో ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వసతి గృహ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. బాలికల సంరక్షణ పట్ల బాధ్యత, సేవాభావం కలిగిన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వార్డెన్ విజయలక్ష్మి కోరారు.

# రాజ్యసభ సీట్లను సైతం కాజేసే స్థాయికి బీజేపీ రాజకీయాలు దిగజారాయి.

- మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్



**తలకొండపల్లి,జూన్ 11 (ప్రజాజ్యోతి)** దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే కుట్రలకు బీజేపీ పాల్పడుతోందని ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ విమర్శించారు. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రజల ఓట్లను అపహరించే రాజకీయాలకు పాల్పడిన బీజేపీ,ఇప్పుడు ఏకంగా రాజ్యసభ స్థానాలను కూడా దక్కించుకునేందుకు ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేసే స్థాయికి చేరుకుందన్నారు. ప్రతిపక్షాల గొంతును నొక్కివేయడం,రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతను దెబ్బతీయడం బీజేపీ పాలనలో పరిపాటిగా మారింది"అని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక దురదృష్టకర ఘటనగా అభివర్ణించారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా,పారదర్శకంగా జరగాల్సిన సమయంలో అధికార పార్టీ ప్రభావంతో ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే విధంగా వ్యవహరించడం అత్యంత ఆందోళనకరమన్నారు. దేశ రాజ్యాంగం ప్రతి రాజకీయ పార్టీకి,ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించేలా రూపొందించబడిందని,కానీ బీజేపీ మాత్రం అధికార అహంకారంతో ప్రజాస్వామ్య వ్యవస్థలను తన రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని విమర్శించారు. ఇటువంటి చర్యలు దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని,భవిష్యత్‌లో ఎన్నికల వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే అవకాశం ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని,ఈ అంశంపై రాజకీయంగా,న్యాయపరంగా అన్ని విధాలుగా పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికార దుర్వినియోగం,రాజ్యాంగ ఉల్లంఘనలకు వ్యతిరేకంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందనీ,అధికార బలంతో ప్రతిపక్షాలను అణగదొక్కే ప్రయత్నాలు ఎంత చేసినా,చివరకు ప్రజల తీర్పే అంతిమమని,ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తి ప్రజల చేతుల్లోనే ఉందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ పేర్కొన్నారు..

# అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అటవీ, అగ్నిమాపక అధికారుల అవగాహన



**మేడ్చల్, జూన్ 11 (ప్రజాజ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి నాల్గవ వార్డు రాజ బొల్లారం తండాలో అటవీ, అగ్నిమాపక శాఖల అధికారులు స్థానిక వార్డు ప్రజలకు కౌన్సిలర్ మాలోత్ శాంతిరాజు నాయక్ ఆధ్వర్యంలో పలు అంశాలపై గురువారం అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా వ్యవహరించాలి, మంటలను ఎలా అదుపులోకి తీసుకురావాలి, అలాగే అగ్ని ప్రమాదాలలో రకాలను ప్రజలకు వివరించారు. అటవీ ప్రాంతంలో కొందరి నిర్లక్ష్యంతో ఎలా మంటలు అంటుకుంటాయి ఆ సమయంలో అక్కడ ఉన్న వ్యర్థ పదార్థాలను మంటలనుండి ఎలా వేరు చేయాలి, అగ్నిప్రమాదం జరిగితే అగ్నిమాపక సిబ్బందికి తక్షణమే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అధికారులు సూచించారు. కార్యక్రమంలో రంగారెడ్డి డివిజన్ మేనేజర్ వీ. తనుజ, సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు సన్నద్ధం నైరుతి రాకతో

# పలకరించిన తొలకరి

**వికారాబాద్ :** నైరుతి రుతుపవనాల రాకతో వికారాబాద్ జిల్లాలో తొలకరి వర్షం పలుకరించింది. గత నాలుగైదు రోజులుగా పలు మండలాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలను నాటేందుకు వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేసిన రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఓ మోస్తరు వర్షం మాత్రమే కురిసింది కాబట్టి ఇప్పుడే ఎవరూ విత్తనాలను నాటవద్దని జిల్లా వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. భూమిలో సరిపోను పదునుంటేనే విత్తనాలు నాటాలని, సరైన పదును లేనట్లయితే మొలకెత్తిన విత్తనాలు కూడా ఎండిపోయే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ప్రధానంగా 60 నుంచి 70 మి.మీ వర్షపాతం నమోదైన తర్వాతనే విత్తనాలను నాటితే నాటిన ప్రతీ విత్తనం మొలకెత్తే అవకాశముంటుందని పేర్కొంటున్నారు. మరోవైపు తొందరపడి మోస్తరు వర్షానికే విత్తనాలను నాటవద్దని జిల్లా వ్యవసాయాధికారులు ఊరూరా రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలో వానకాలం సీజన్‌లో 5.89 లక్షల ఎకరాల్లో ఆయా పంటలు సాగవుతాయని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. సరిపోను ఎరువులు, విత్తనాలను కూడా అందుబాటులో ఉంచారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 11.2 మి.మీ వర్షపాతం నమోదైంది.



### నకిలీ విత్తనాలతో నష్టపోకుండా చర్యలు

నకిలీ విత్తనాలపై జిల్లా యంత్రాంగం గట్టి నిఘా పెట్టింది. ఏ ఒక్క రైతు కూడా నకిలీ విత్తనాల బారిన పడకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి ఏటా నకిలీ విత్తనాల బారిన పడి ఎంతో కొంత మంది రైతులు నష్టపోతున్న దృష్ట్యా ఈ ఏడాది ఏ ఒక్క రైతూ నష్టపోవద్దని పక్కా నిఘా పెట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రతి మండలానికి ఒక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని నియమించారు. మండల వ్యవసాయాధికారితోపాటు తహసీల్దార్, ఎస్ఐలతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయగా, ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నారు.

నకిలీ విత్తనాలపై జిల్లా రైతాంగానికి కూడా జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేకంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టి, అన్ని దుకాణాల్లోనూ ప్రతిరోజూ తనిఖీలు చేస్తూ నకిలీ విత్తనాలకు పూర్తిగా చెక్ పెట్టేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. జిల్లా టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో భాగంగా ఇటీవల జిల్లాలో 6.7 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్ చేశారు.

### తొందరపడొద్దు

జిల్లా రైతులెవరూ తొందరపడి ఇప్పుడే విత్తనాలను వేయొద్దు. నేలలో సరిపోను తేమ శాతం వచ్చిన తర్వాతనే విత్తనాలను నాటాలి. మరో ఒకట్రెండు మంచి వానలు కురిసిన అనంతరమే విత్తనాలను నాటాలి. ఒకవేళ ఇప్పుడే విత్తనాలను నాటితే విత్తనాలు మొలకెత్తవు. మళ్లీ విత్తనాలను నాటాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ సీజన్‌లో సాగు చేసే పంటలకు సరిపడా ఎరువులు, విత్తనాలను జిల్లాలో అందుబాటులో ఉంచాం.

# ఈ నెలాఖరులో కరీంనగర్ నూతన కలెక్టరేట్

**సీఎం చేతుల మీదుగా ప్రారంభం**

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం



అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు. గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. మానేరు రివర్‌ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి క్వీన్ మళ్లీ తప్పించుకుంది...

**హైదరాబాద్ :** తెలంగాణలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, అమ్మకాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. భారీ ఆపరేషన్లు చేపడుతోంది. ఈ క్రమంలోనే ఈగల్ ఫోర్స్ ఏర్పాటైనప్పటి నుంచి ఎన్నో డ్రగ్స్ ముఠాలు, గంజాయి ముఠాల ఆట కట్టించింది. ఈ క్రమంలోనే నీతూ బాయి అనే లేడీ డాన్, గంజాయి క్వీన్ మాత్రం ఎప్పటికప్పుడు పోలీసులకు సవాల్ విసురుతూనే ఉంది. గతంలో కొన్నిసార్లు పోలీసుల నుంచి తప్పించుకు పారిపోయిన నీతూబాయి.. తాజాగా మరోసారి ఈగల్ ఫోర్స్ పంజా నుంచి తప్పించుకోవడం తీవ్ర దుమారం రేపుతోంది. గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని పక్కా సమాచారంతో దాడులు చేసిన ఈగల్ ఫోర్స్‌కు భారీ మొత్తంలో ఐటీ ఉద్యోగులు చిక్కగా.. నీతూబాయి పరారైనట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ కోర్ ఐటీ ప్రాంతమైన నానక్‌రాంగూడలో గంజాయి విక్రయాలు, వినియోగాలపై ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్ చేపట్టింది. డ్రగ్ డాన్ నీతూబాయిని పట్టుకోవడమే లక్ష్యంగా ఈగల్ ఫోర్స్ చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఆమె తప్పించుకుంది. ఈగల్ ఫోర్స్ వస్తుందన్న సమాచారం అందుకున్న నీతూబాయి.. అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఆమెను పట్టుకోవడం కోసం నానక్‌రాంగూడలో ఈగల్ ఫోర్స్ అణువణువూ గాలింపు చేపట్టింది. ఐటీ ఉద్యోగులు అత్యధికంగా ఉండే నానక్‌రాంగూడ ప్రాంతంలో నీతూబాయి.. భారీ ఎత్తున గంజాయి విక్రయాలు కొనసాగిస్తున్నట్లు ఈ తనిఖీల్లో వెల్లడైంది. గంజాయి కొనుగోలు చేసేందుకు భారీ మొత్తంలో ఐటీ ఉద్యోగులు.. నానక్‌రాంగూడలోని నీతూబాయి ఇంటి ముందు క్యూ కట్టినట్లు ఈగల్ ఫోర్స్ వెల్లడించింది. ఈ క్రమంలోనే ఒక గంట వ్యవధిలోనే ఏకంగా 50 మంది ఐటీ ఉద్యోగులను పట్టుకున్నట్లు తెలిపింది.

## రోడ్డు విస్తారణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ నుండి కరీంనగర్ వెళ్లే కొత్తపల్లి రాజీవ్ రహదారి వరకు నిర్మితమవుతున్న ఫోర్ లేన్ రోడ్డు విస్తరణ పనులను మంత్రి పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ పోల్స్ తొలగించి వాటి స్థానం లో నిర్మిస్తున్న విద్యుత్ టవర్స్ పనులను



పరిశీలించి విద్యుత్ తీగల స్తంభాల తొలగింపు పై సిబ్బంది తో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. తరువాత రహదారి విస్తరణ లో భాగంగా కొండాపూర్ గ్రామ శివారుల్లో నిర్మితమవుతున్న కల్వర్టులను పరిశీలించారు. రోడ్డు విస్తరణ లో పెండింగ్ లో ఉన్న కల్వర్టులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం ప్యాకేజీ 1,2 కింద 163.20 కోట్లు మంజూరు చేసింది .కొత్తపల్లి నుండి సందరగిరి 10 కిమీ రోడ్డు విస్తరణకు ప్యాకేజీ -1 కింద 86 కోట్లు మంజూరు చేసింది. సుదరగిరి నుండి హుస్నాబాద్ కి ప్యాకేజీ 2 కింద 77.20 కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు.

## మల్కాజిగిరిలో మహిళ హత్య కేసు ఛేదన

**గంటల్లోనే ప్రధాన నిందితుడి అరెస్ట్**

**పిస్టల్, తూటాలు, కత్తులు స్వాధీనం**

మల్కాజిగిరి : మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన మహిళ హత్య కేసును పోలీసులు గంటల వ్యవధిలోనే ఛేదించారు. కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన దేశీయ తయారీ పిస్టల్, సజీవ తూటాలు, కత్తులు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం. 479/2026 కేసు వివరాలను పోలీసులు వెల్లడించారు. మృతురాలు ధమరా నిశారాణి (35) కాగా, ప్రధాన నిందితుడు ఆమె భర్త ధమరా అరుణ్ కుమార్ (48). అతడు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. మరో నిందితుడు హర్దిందర్ సింగ్ అలియాస్ హర్భజన్ సింగ్ పరారీలో ఉండగా, మిర్ ముజమ్మిల్ అలీ ఖాన్ (23) పాత్రపై కూడా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. దాంపత్య విభేదాలే హత్యకు కారణం పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, అరుణ్ కుమార్ మొదట నిశారాణి అక్కను వివాహం చేసుకున్నాడు. అనంతరం నిశారాణిని వివాహం చేసుకున్నాడు. గత కొంతకాలంగా భార్య నిశారాణి ప్రవర్తనపై అనుమానాలు పెంచుకున్న అరుణ్ కుమార్ తరచూ ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. ఈ వేధింపుల కారణంగా నిశారాణి పలుమార్లు మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని తన బంధువుల వద్ద ఆశ్రయం పొందినట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల దాంపత్య కలహాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, జూన్ 10న సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో మారుతి నగర్‌లోని తన నివాసంలోనే నిశారాణిపై తుపాకీతో కాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

### గతంలోనూ తుపాకీ కేసులో నిందితుడు

అరుణ్ కుమార్ గతంలో అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 134/2026లో అక్రమ తుపాకీ కలిగి ఉన్న కేసులో నిందితుడిగా ఉన్నట్లు విచారణలో తేలింది. ఆ కేసులో జ్యుడీషియల్ కస్టడీ అనంతరం విడుదలై తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత కుటుంబ కలహాలు మరింత పెరిగినట్లు పోలీసులు గుర్తించారు.

### గంటల్లోనే ఛేదించిన పోలీసులు

హత్య జరిగిన వెంటనే మల్కాజిగిరి పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఇతర కీలక సమాచారాన్ని విశ్లేషించి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో జూన్ 11న ఉదయం మౌలాలి రైల్వే స్టేషన్ సమీపంలో ప్రధాన నిందితుడు అరుణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు,ఒక దేశీయ తయారీ పిస్టల్,మూడు సజీవ తూటాలు ఉన్న మ్యాగజైన్,ఒక స్టెయిన్‌లెస్ స్టీల్ బటన్ నైఫ్,రెండు స్టెయిన్‌లెస్ స్టీల్ కత్తులు,ఒక సర్జికల్ బ్లేడ్,ఒక మారుతి బలెనో కారు,ఒక బజాజ్ చేతక్ స్కూటర్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఆధ్వర్యంలో, జాయింట్ కమిషనర్ సి. శ్రీధర్, అదనపు డీసీపీ రామ్ కుమార్, ఏసీపీ వి. యాదగిరి రెడ్డి, ఇన్‌స్పెక్టర్ బి. సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సి. శ్రీను, ఏఎస్ఐ బి. సుబ్బరాజు, హెడ్ కానిస్టేబుల్ బి. శ్రీనివాస్, పీసీలు ఎస్. యెల్లా స్వామి, ఎం. షానూర్ బాబు తదితరుల ప్రత్యేక బృందం సమన్వయంతో కేసును ఛేదించింది. కేసును వేగంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. కుటుంబ హింస, బెదిరింపులు, అక్రమ ఆయుధాల వినియోగం వంటి ఘటనలను వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 / 112కు తెలియజేయాలని మల్కాజిగిరి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుటుంబ వివాదాలను నిర్లక్ష్యం చేస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. అక్రమ తుపాకులు, ప్రాణాంతక ఆయుధాలను కలిగి ఉండటం, రవాణా చేయడం, వినియోగించడం వంటి చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలు, అక్రమ ఆయుధాల సమాచారం, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికల గురించి పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల,

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు వచ్చేశాయి. గురువారం (జూన్ 11న) ఉదయం ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఫస్టియర్, సెకండియర్ సంబంధించిన సాధారణ (జనరల్), ఒకేషనల్ కోర్సుల ఫలితాలను తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. ఇటీవల జరిగిన సప్లిమెంటరీ, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.80 లక్షల మంది ఇంటర్ విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ బోర్డు ఈ ఫలితాలను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే విడుదల చేసింది. పరీక్షలు రాసిన విద్యార్థులు బోర్డు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి ఫలితాలు చెక్ చేసుకోవాలని సూచించారు. తమ హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి విద్యార్థులు ఫలితాలు చెక్ చేసుకోవాలి. మార్కుల షీట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 13వ తేదీన ప్రారంభమై 28న ముగిశాయి. అయితే కాలేజీలలో ప్రవేశాలు, విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని రిజల్ట్స్ త్వరగా విడుదల చేశారు.

## కలెక్టరేట్ ముందు ఏఐవైఎఫ్ ధర్నా

**మేడ్చల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని అదే విధంగా రాష్ట్రంలోని అన్ని శాఖలపై శ్వేత పత్రం విడుదల చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాలను రద్దు చేసి శాశ్వత ఉద్యోగాల ద్వారా యువతకు భరోసా కల్పించాలని అదే విధంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలుచేయాలని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ంఎజఈ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు...

## నాచారంలో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు

**మేడ్చల్:** నరేంద్ర మోదీ భారతదేశంలో అత్యధిక కాలం 4,399 రోజులు నిరంతరాయంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా చారిత్రక రికార్డు సృష్టించడంతో దేశం మరింత అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ నాచారం లో బీజేపీ నేతలు స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజలకు సిర్పూర్ ఖాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్యేక పూజలు నిర్వహించి మోదీ దీర్ఘాయుష్ తో జీవించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా పాల్వాయి హరీష్, రవి నాయక్ మాట్లాడుతూ మోదీ దేశానికి నిరంతరం సేవలు అందించాలని మరియు 'వికసిత భారత్' ఆశయం నెరవేరాలని ప్రార్థించారు. ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో, మోదీ నాయకత్వంలో దేశానికి స్థిరమైన పాలన లభించడం గర్వకారణమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా మోదీ ఒక సరికొత్త మైలురాయిని చేరుకున్నారని వారు కొనియాడారు...

## రెండు లారీలు ఢీ..

## డ్రైవర్ సజీవ దహనం

**నిర్మల్ :** నిర్మల్ మండలం మేడిపల్లి గ్రామం వద్ద నేషనల్ హైవే 44 పై బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ టైరు పంచర్ కావడంతో రోడ్డుపైన ఆగింది. ఆగి ఉన్న లారీని హైదరాబాద్ కు జొన్నల లోడు తీసుకుని వెళుతున్న మరో లారి ఢీకొంది. ప్రమాదంలో జొన్నల లోడ్డుతో వెళ్తున్న లారీలోమంటలు చెలరేగాయి. లారీ డ్రైవర్ ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రానికి చెందిన జవారి సింగ్ సజీవ దహనం అయ్యాడు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటన స్థలికి చేరుకుని మంటలను అదుపు చేసారు. లారీలు ఢీకొన్న ప్రమాదాన్ని చూస్తూ పక్కనుంచి అదిలాబాద్ వైపు వెళ్తూ ఎదురుగా వస్తున్న లారీని ఇన్నోవా ఢీకొంది. కారు, డ్రైవర్ కాళ్లు విరిగాయి. భాధితుడిని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. .





# మెగా హీరోల దూకుడు.. మూడు సినిమాలతో 900 కోట్ల బిజినెస్

తెలుగు సినీ పరిశ్రమలో ప్రస్తుతం మెగా హీరోల హవా కొనసాగుతోంది. వరుస విజయాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ మెగా ఫ్యామిలీ హీరోలు మరోసారి తమ స్టార్ పవర్‌ను నిరూపిస్తున్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, చిరంజీవి, రామ్ చరణ్ నటించిన తాజా చిత్రాలు భారీ వసూళ్లు నమోదు చేయడంతో మెగా అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. ఒక్కో హీరో ఒక్కో స్టైల్‌లో ప్రేక్షకులను అలరిస్తూ, రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. 2025లో విడుదలైన ఓజీ ద్వారా పవన్ కళ్యాణ్ అభిమానులకు సరికొత్త అనుభూతిని అందించారు. స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో కనిపించిన పవన్, తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.తెలుగు వార్తలు సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్, పవన్ లుక్, డైలాగ్స్ అభిమానుల్లో భారీ క్రేజ్‌ను తీసుకువచ్చాయి. విడుదల అనంతరం ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి పవన్ కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది.ఇక మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సంక్రాంతి బరిలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. 70 ఏళ్ల వయసులోనూ తన ఫిట్‌నెస్, ఎనర్జీ, కామెడీ టైమింగ్‌తో చిరంజీవి మరోసారి ప్రేక్షకులను మెప్పించారు. కొత్త లుక్‌తో తెరపై కనిపించిన ఆయనకు అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ చిత్రం కూడా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి సంక్రాంతి సీజన్‌లో భారీ విజయంగా నిలిచింది. ఇక ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న చిత్రం పెద్ది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఈ స్పోర్ట్స్ ఎమోషనల్ డ్రామాలో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత భావోద్వేగభరితమైన పాత్రల్లో ఒకటి పోషించారు. సినిమాలో చరణ్ నటన, పాత్ర కోసం చేసిన కష్టం ప్రేక్షకులను ఆకట్టుకుంది. భావోద్వేగ సన్నివేశాల్లో ఆయన ప్రదర్శనకు మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ఇప్పటికే రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ చిత్రం, త్వరలోనే రూ.400 కోట్ల మార్క్‌ను అందుకునే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తంగా పవన్ కళ్యాణ్ 'ఓజీ', చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు', రామ్ చరణ్ 'పెద్ది' చిత్రాలు కలిసి రూ.900 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు నమోదు చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇటీవల కాలంలో టాలీవుడ్ ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య ఈ భారీ విజయాలు పరిశ్రమకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రభాస్‌తో ధురంధర్ దర్శకుడు ఆదిత్య ధర్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, పాన్ ఇండియా దర్శకుడు ఆదిత్య ధర్ కలయికపై వార్తలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. సోషల్ మీడియాలో ఈ కాంబినేషన్ గురించి ప్రచారం జోరుగా సాగుతోంది. కానీ ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. వాళ్లిద్దరూ కలిశారనేది నిజం. కొన్ని ఐడియాస్ షేర్ చేసుకున్నారనేది కూడా నిజం. కానీ ఈ కాంబినేషన్ పై ఎలాంటి కన్ ఫర్మేషన్ లేదు. ఇదే విషయాన్ని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభాస్ ప్రస్తుతం వరుసగా పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఓవైపు దర్శకుడు సందీప్ వంగాతో స్పిరిట్ షూటింగ్ జరుగుతోంది. మరోవైపు ఫౌజీ సెట్స్ పై ఉంది. వాటితో పాటు కల్కి–2 సినిమా పనులు కూడా కొనసాగుతున్నాయి. అనంతరం సలార్–2 కూడా లైన్‌లో ఉంది. ఇలాంటి బిజీ షెడ్యూల్ మధ్య ప్రభాస్ మరో కొత్త ప్రాజెక్ట్‌కు కాల్షీట్లు కేటాయించే పరిస్థితి లేదు. ఇక ఆదిత్య ధర్ విషయానికి వస్తే.. ఆయనకు ఇప్పటికే జియోతో మరో చిత్రానికి కమిట్‌మెంట్ ఉంది. జీ స్టూడియోస్ కూడా ఆయనతో కొత్త ప్రాజెక్ట్ కోసం ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా ఓటీటీలో విడుదలైన ధురంధర్–2 (ది రివెంజ్) రికార్డ్ వ్యూస్ తో దూసుకుపోతోంది. రణ్వీర్ సింగ్ హీరోగా వచ్చిన ఈ ఫ్రాంచైజీ ఆల్ టైమ్ హిట్స్ లో ఒకటిగా నిలిచింది. అందువల్ల ప్రభాస్ -- ఆదిత్య ధర్ కాంబినేషన్ పై ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. వీళ్ల మధ్య ఎలాంటి కథా చర్చలు జరగలేదు. కానీ కొన్ని నిర్మాణ సంస్థలు మాత్రం వీళ్లను కలిపే ప్రయత్నం చేస్తున్నాయన్నది మాత్రం నిజం.



# సూర్య '50'వ సినిమా టాలీవుడ్ డైరెక్టర్‌తోనేనా? హాట్ టాపిక్‌గా ఆ క్రేజీ కాంబినేషన్!


కోలీవుడ్ వర్గాల్లో ఇప్పుడు ఒక ఆసక్తికరమైన వార్త హల్‌చల్ చేస్తోంది. వైవిధ్యభరితమైన పాత్రలతో దేశవ్యాప్తంగా భారీ క్రేజ్ సంపాదించుకున్న స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఇటీవలే 'కరుప్పు' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, తన నటనతో విమర్శకుల ప్రశంసలు సైతం దక్కించుకుని మంచి జోష్‌లో ఉన్నారు సూర్య. ఈ ఉత్సాహంతోనే ఆయన తన తదుపరి చిత్రాలను శరవేగంగా పూర్తి చేసే పనిలో పడ్డారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో తన 46వ చిత్రమైన 'విశ్వనాథ్ అండ్ సన్స్' షూటింగ్‌ను ముగించుకుని, విడుదలకు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు చిత్రబృందం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా విడుదలైన వెంటనే సూర్య ఏమాత్రం గ్యాప్ తీసుకోకుండా తన 47వ ప్రాజెక్టును పట్టాలెక్కించబోతున్నాడు. క్రేజీ డైరెక్టర్ జీతూ మాధవన్ దర్శకత్వంలో 'సూర్య 47' సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రంతో పాటు సూర్య ఫ్యూచర్ లైనప్‌లో టాలెంటెడ్ డైరెక్టర్లు పా రంజిత్, టి.జె.జ్ఞానవేల్ వంటి ప్రముఖ దర్శకులు కూడా లైన్‌లో ఉన్నారు. వీరితో చేయబోయే సినిమాలు కూడా విభిన్నమైన జోనర్లలో ఉండబోతున్నాయని సమాచారం. అయితే వీటన్నింటికంటే ముఖ్యంగా ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో సూర్య కెరీర్‌కు సంబంధించిన ఒక ల్యాండ్‌మార్క్ మూవీ గురించిన చర్చ చాలా బలంగా నడుస్తోంది. సూర్య సినీ ప్రస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన, మైల్‌స్టోన్ లాంటి 50వ చిత్రాన్ని (రాబతీఅఘు 50) టాలీవుడ్ టాప్ కమర్షియల్ మాస్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కించబోతున్నారనే టాక్ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో జోరుగా వినిపిస్తోంది. అనిల్ రావిపూడి చెప్పిన ఒక వినూత్నమైన కమర్షియల్ లైన్ సూర్యకు విపరీతంగా నచ్చిందని, అందుకనే ఈ మైల్‌స్టోన్ ప్రాజెక్ట్‌ను ఆయనకు అప్పగించే ఆలోచనలో సూర్య ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన చర్చలు ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్నాయని, అన్నీ కుదిరితే త్వరలోనే ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# నాని 'ది ప్యారడైజ్' షూటింగ్ ఆలస్యం.. రెండు పార్టులుగా ప్లాన్ చేస్తున్నారా?

టాలీవుడ్ స్టార్ నటుడు నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన భారీ చిత్రం 'ది ప్యారడైజ్'. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'దసరా' తర్వాత వస్తున్న సినిమా కావడంతో, ఈ ప్రాజెక్ట్‌పై ప్రకటన వచ్చిన మొదటి రోజు నుంచే అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రంలో నాని సరసన కయాదు లోహర్ కథానాయికగా నటిస్తోంది. అయితే, ప్రస్తుతం ఈ సినిమా చుట్టూ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. సినిమా షూటింగ్ ఊహించిన దానికంటే ఎక్కువగా ఆలస్యం అవుతుండడం, మరోవైపు సినిమాపై ఉన్న హైప్ క్రమంగా తగ్గే ప్రమాదం ఉందనే ఆందోళన అభిమానుల్లో వ్యక్తమవుతుండడమే దీనికి ప్రధాన కారణం. సాధారణంగా నాని సినిమాలు చాలా వేగంగా, పక్కా ప్లానింగ్‌తో పూర్తవుతుంటాయి. కానీ, 'ది ప్యారడైజ్' విషయంలో మాత్రం కథ వేరేలా కనిపిస్తోంది. అనుకున్న సమయానికి సినిమా పూర్తి కాకపోవడం నాని అభిమానులను సైతం తీవ్ర ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఎందుకంటే, ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైనప్పటి నుండి నాని గానీ, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల గానీ, లేదా ఈ చిత్రంలోని ఇతర ముఖ్య నటీనటులు గానీ మరే ఇతర కొత్త సినిమాకూ కమిట్ అవ్వలేదు. అందరూ పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే తమ దృష్టిని కేంద్రీకరించారు. అయినప్పటికీ, గత కొన్ని నెలలుగా నిరంతరాయంగా షూటింగ్ జరుగుతున్నా, ఇంకా దాదాపు రెండు నెలలకు పైగానే టాకీ పార్ట్ మరియు మేజర్ యాక్షన్ షెడ్యూల్స్ బ్యాలన్స్ ఉన్నాయనే సరికొత్త రూమర్స్ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తున్నాయి. ఈ సుదీర్ఘమైన షూటింగ్ షెడ్యూల్స్ వెనుక ఉన్న అసలు కారణాలపై ఇప్పుడు సరికొత్త ఊహాగానాలు మొదలయ్యాయి. ఇన్ని రోజులుగా చిత్రీకరణ జరుపుకుంటుందంటే, 'ది ప్యారడైజ్' చిత్రాన్ని ఒకేసారి రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# మొదటి వారంలోనే రూ.345 కోట్లు.. రూ. 400 కోట్ల దిశగా రామ్ చరణ్ 'పెద్ది'




రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన మోస్ట్ అవేటెడ్ మూవీ 'పెద్ది' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా, గత వారం భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి వచ్చింది. విడుదలకు ముందు నుంచే ఈ సినిమాపై ఉన్న క్రేజ్ కారణంగా, బుధవారం సాయంత్రం ప్రదర్శించిన పెయిడ్ ప్రీమియర్స్ నుంచే ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్, బ్లాక్ బస్టర్ రివ్యూస్ సొంతం చేసుకోవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి ఓపెనింగ్స్‌ను నమోదు చేసింది. ఆ అద్భుతమైన ఊపును అలాగే కొనసాగిస్తూ.. ఇప్పుడు ఈ చిత్రం విజయవంతంగా మొదటి వారం రన్‌ను పూర్తి చేసుకుని థియేటర్ల దగ్గర రియల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక కలెక్షన్ల విషయానికి వస్తే, 'పెద్ది' కేవలం మొదటి వారంలోనే ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 345 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేసింది. రామ్ చరణ్ కెరీర్‌లోనే సోలో హీరోగా ఇది బిగ్గెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. 'ఆర్ఆర్ఆర్' వంటి మల్టీస్టారర్ చిత్రం తర్వాత చరణ్ సత్తాను ఒంటరిగా బాక్సాఫీస్ వద్ద నిరూపించిన చిత్రమిదేనని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ఎక్కడా తగ్గకుండా చాలా వేగంగా 400 కోట్ల మార్కు వైపు దూసుకుపోతోంది. లాంగ్ రన్‌లో ఈ చిత్రం ఇంకెన్ని వందల కోట్ల క్లబ్‌లో చేరుతుందో, ఎక్కడ ల్యాండ్ అవుతుందో చూడాలని ఇండస్ట్రీ వర్గాలు ఎంతో ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌కు తోడు, ఆయన సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించి తన నటనతో, గ్లామర్‌తో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే సీనియర్ నటుడు జగపతి బాబు, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ తమదైన సాలిడ్ మరియు వైవిధ్యమైన పాత్రల్లో నటించి సినిమాకు మరింత బలాన్ని చేకూర్చారు. ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాకు ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (దీ+వీ) సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వచ్చిన ఈ చిత్రం చరణ్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ మైల్‌స్టోన్‌గా నిలిచిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com